గిదేం స్పెషల్ బాదుడు?

బస్సుల సంఖ్య పెంచకుండా.. టికెట్ ధరలు పెంచడమేంది?

ఆర్టీసీ టికెట్ ధరల పెంపుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): సామాన్యుల జేబులను ఖాళీ చేసేలా.. టీజీఎస్ఆర్టీసీ టికెట్ ధరలను పెంచిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల నుంచి ముక్కు పిండి చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని ఆయన ధ్వజమెత్తారు. టికెట్ ధర రూ.140తో జేబీఎస్ నుంచి సిద్దిపేటకు వచ్చిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ. 200 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ సూపర్‌లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే.. పండుగ వేళ రూ.420కి పెంచారని మండిపడ్డారు. 'బస్సుల సంఖ్య పెంచకుండా, టికెట్ చార్జీలు పెంచి ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే ప్రజా పాలనా ముఖ్య మంత్రి గారు..?' అని ప్రశ్నించారు.

ధరలు పెంచలేదు..: వీసీ సజ్జనార్

పండుగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ విపరీతంగా టికెట్ ధరలు పెంచిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలను సంస్థ సవరించినట్టు ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. స్పెషల్ బస్సులకు కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని గుర్తుచేశారు.

రియల్ ఏజెంట్ల మెడపై హైడ్రా కత్తి

- నోటీసులతో వెంటపడుతున్న ఇండ్ల యజమానులు
- ప్రభుత్వం తీరుతో స్కూల్ అండ్ మీడియం ఏజెంట్లు బేజారు
- అనుమతులిచ్చిన వారిని వదిలి, తమను ఇరుకున పెట్టారని ఆందోళన

రఘురాం(పేరు మార్చాం) వరంగల్‌కు చెందిన గ్రాడ్యుయేట్. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి ఉప్పల్‌లో స్థిరపడ్డాడు. స్థానికంగా రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా మారాడు. 12ఏళ్లుగా 90 నుంచి 100 ప్లాట్ల వరకు విక్రయించాడు. రెండేండ్ల కిందట పీర్జాదీగూడ సమీపంలో రెండు ఇండిపెండెంట్ ఇండ్లను విక్రయించాడు. తాజాగా ఆ ఇండ్లకు స్థానిక బల్దియా అధికారులు నోటీసులు అంటించారు. దీంతో ఆ ఓనర్లు నేరుగా రఘురాం వెంటపడుతున్నారు. ''నీ వల్లే ఈ ఇల్లు కొనుగోలు చేశాం. ఇప్పుడేమో నోటీసులు అంటించారు. నువ్వే పరిహారం చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు.'

శామీర్‌పేట్‌లో ఓపెన్ ప్లాట్లను విక్రయించే సుదర్శన్..హెచ్‌ఎండీపీ అనుమతులతో డెవలప్ చేసిన ఓ లేఅవుట్‌లో నాలుగు ప్లాట్లను తెలిసిన వారికి ఇప్పించాడు. ఇటీవల హైడ్రా నోటీసులు జారీ చేయడంతో సుదర్శన్‌కు కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. ప్లాట్లను ఇప్పించినందుకు నువ్వే బాధ్యత వహించాలని కొనుగోలుదారులు తరుముతున్నారు.

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 14(నమస్తే తెలంగాణ): ఇవేవో ఒకటి రెండు సంఘటనలు మాత్రమే కాదు. హైదరాబాద్ కేంద్రంగా ఇన్నాళ్లు రియల్ ఎస్టేట్ ఏజెంట్లుగా ఉపాధి పొందిన వారు బాధితులుగా మారుతున్నారు. 'ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్టు'గా రియల్ ఎస్టేట్ ఏజెంట్ల మెడపై ప్రస్తుతం హైడ్రా కత్తి వేలాడుతున్నది. అనుమతులు ఇచ్చిన ప్రభుత్వ సంస్థలు బాగానే ఉన్నాయి. ఇన్నాళ్లు నివాసం ఉన్న ఇంటి యజమానులు బాగానే ఉన్నారు. కానీ ఏజెంట్ల పరిస్థితి తలకిందులుగా మారింది. ఉపాధి కోసం రియల్ ఎస్టేట్‌లో భూములు, ప్లాట్లను విక్రయించే ఎంతో మంది ఏజెంట్లు బలిపీఠం ఎక్కుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మ్యాపుల ప్రకారం చెరువుల హద్దులను నిర్ధారించడంతో ఎప్పుడో కట్టిన, డెవలప్ చేసిన వెంచర్లు కూడా ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలోకి వస్తున్నాయి. ఇండ్లను ఎందుకు కూల్చకూడదో చెప్పాలంటూ నోటీసులు అంటించడంతో యజమానులు బిల్డర్లతోపాటు, ఏజెంట్ల వెంటపడుతున్నారు.

'రియల్' కుదుపు

చెరువుల ఆక్రమణల పేరిట కాంగ్రెస్ సర్కార్ రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదిపేస్తున్నది. దీంతో భూముల ధరలు ఎక్కడికక్కడ నిలిచిపోయేలా చేస్తోంది. ప్రస్తుతం హైడ్రా నోటీసులు ఇస్తున్న నిర్మాణాలు అనుమతులు లేకుండా, ఆక్రమించుకుని, రాత్రికి రాత్రే కట్టుకున్నవి అనుకుంటే పొరపాటే. ఐదారేండ్ల కిందట అధికారుల నుంచి పక్కా అనుమతులు తీసుకొని నిర్మించుకున్న భవనాలు కూడా హైడ్రా జాబితాలో చేరిపోవడం ఇంటి యజమానులతోపాటు, రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడినవారిని కూడా ఇప్పుడు కలవరపెడుతున్నది. ముఖ్యంగా ఏజెంట్లు, బిల్డర్లు, కొనుగోలుదారులకు ప్రభుత్వం తీరు తలనొప్పిలా మారింది.

ఏజెంట్లపై ఒత్తిడి...

చుట్టూ ఐదారు జిల్లాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నగరంలో ఎంతోమంది రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో ఓపెన్ ప్లాట్లు, రెసిడెన్షియల్ ఫ్లాట్లతో పాటు, లగ్జరీ విల్లాలను విక్రయించే ఏజెంట్లు, స్థిరాస్తి వ్యాపారులు, కన్సల్టెన్సీ నిర్వాహకులు కూడా ఉన్నారు. ఏజెంట్లతోపాటు, పార్ట్ టైం తరహాలో తెలిసిన వారికి ఓపెన్ ప్లాట్లు ఇప్పించే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, గృహిణులు కూడా ఉన్నారు. వీరి సంఖ్య సుమారు 8-10లక్షల పైమాటే. రేవంత్ రెడ్డి సర్కార్ పుణ్యాన వీరి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఇక భూమి కొనాలంటేనే ప్రజలు భయపడిపోతున్నా రు. ఇదే ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగం కుదేలుకు కారణమవుతున్నది.

సరిపడా బస్సులు లేక అవస్థలు

అర్ధరాత్రి అయిజ బస్టాండ్‌లో ప్రయాణికుల నిరసన

అయిజ బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు గుమిగూడిన ప్రయాణికులు

అయిజ, అక్టోబర్ 14: జోగుళాంబ గద్వాల జిల్లా నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు అయిజ బస్టాండ్‌కు ప్రయాణికులు పెద్ద ఎత్తున చేరారు. సరిపడా బస్సుల్లేకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ.. ఆదివారం అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. గద్వాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు ప్రతి రోజు రాత్రి 10 గంటలకు ఓ బస్సు బయలుదేరి అయిజ బస్టాండ్‌కు రాత్రి 11:15 గంటలకు చేరుకుంటుంది. గద్వాలలో 90 మంది ప్రయాణికులు ఎక్కారు. వారిలో హైదరాబాద్‌కు వెళ్లే వారే అధికంగా ఉన్నారు. ఈ బస్సు అయిజ బస్టాండ్‌లోకి చేరగానే.. అక్కడ అప్పటికే ఎదురుచూస్తున్న సుమారు 200 మంది బస్సులో ఎక్కేందుకు ప్రయత్నించగా.. బస్సు ఖాళీగా లేదు. దీంతో వారంతా ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ అధికారులను ఫోన్‌లో సంప్రదించినా స్పందించకపోవడంతో ఒకే బస్సులో దాదాపు 290 మంది ఎలా వెళ్తారని మండిపడ్డారు. చివరకు 150 మందితో బస్సు హైదరాబాద్‌కు బయలుదేరింది. మిగతావారు రైల్వేస్టేషన్ వైపు పరుగులు తీశారు.

పండుగ చేయని పల్లె

14 జిల్లాల్లో పడిపోయిన మద్యం విక్రయాలు

- హైదరాబాద్ జిల్లాలోనూ తగ్గిన అమ్మకాలు
- విచారణకు ఆదేశించిన ఎక్సైజ్ కమిషనర్
- ధాన్యం చేతికి రాక, రుణమాఫీ కాక పల్లెలు దూరం
- హైదరాబాద్ విక్రయాలపై హైడ్రా ప్రభావం

హైదరాబాద్, అక్టోబర్14(నమస్తే తెలంగాణ): తెలంగాణ పల్లెల్లో దసరా వెలవెలబోయింది. ఈ సారి మద్యం అమ్మకాలతో ఖజానా నింపుకోవచ్చని భావించిన ఎక్సైజ్ అందకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసింది. ప్రతి డిపోలో కోటి కేసులకు తగ్గకుండా మద్యం అందుబాటులో ఉంచింది. అయితే, ఈసారి అంచనాలు తలకిందులయ్యాయి. ఈసారి ప్రజలు చుక్కను పక్క నపెట్టి ముక్కతోనే పనికానిచ్చారు. ఈసారి ఏకంగా 14 జిల్లాల్లో మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. ఈ జాబితాలో హైదరాబాద్ కూడా ఉంది. దసరా సమయంలో హైదరాబాద్‌లో మద్యం అమ్మకాలు ఈ స్థాయిలో పడిపోవడం గత పదేండ్లలో ఇదే తొలిసారి. దీంతో ఎక్సైజ్ కమిషనర్ విచారణకు ఆదేశించారు.

హైదరాబాద్‌లో మైనస్‌లోకి విక్రయాలు

ఎక్సైజ్ అధికారుల అంచనాల ప్రకారం ఏటా కనీసం 10 నుంచి 12 శాతం మద్యం విక్రయాలు పెరగాలి. గ్రేటర్ హైదరాబాద్‌కు ఏటేటా వలసలు పెరుగుతాయి కాబట్టి ఇక్కడ కనీసం 15 శాతానికి మించి లిక్కర్ సేల్స్ పెరగాలి. గడిచిన ఏడాది నిర్దిష్ట నెలలో జరిగిన మద్యం విక్రయాలను ప్రామాణికంగా తీసుకొని ఈ ఏడాది అదే నెలలో జరిగిన విక్రయాలతో సరిపోల్చుకొని సగటును లెక్కగడతారు. 19 జిల్లాల్లో ఎక్సైజ్ అధికారులు నిర్దేశించుకున్న అంచనాలు తప్పాయి. ఎక్సైజ్‌శాఖకు కీలక ఆదాయ వనరుగా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఈసారి దారుణంగా పడిపోయాయి. వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, శంషాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఈ దసరాకు 20 నుంచి 25 శాతం మద్యం అమ్మకాలు పెరుగుతాయని ఎక్సైజ్ అధికారులు అంచనా వేయగా, 10 శాతం కూడా పెరగలేదు. వికారాబాద్‌లో 7.9 శాతం, మేడ్చల్ 5.3 శాతం సరూర్‌నగర్‌లో 5 శాతం చొప్పున అతి స్వల్పంగా పెరగ్గా, మల్కాజిగిరిలో 0.95 శాతం, శంషాబాద్‌లో 2.75 శాతం మైనస్‌లోకి సెల్స్ పడిపోయాయి.

మూసీ పరీవాహక ప్రాంతంలో..

మూసీ పరీవాహక ప్రాంతం ఉన్న హైదరాబాద్ జిల్లాలో మద్యం విక్రయాలు పూర్తిగా పడిపోయాయి. ఇక్కడ మద్యం సేల్స్ మైనస్‌లోకి వెళ్లిపోయాయి. నిరుడు ఇదే దసరా పండగకు రూ 45.56 కోట్ల విలువైన మద్యం అమ్ముడు పోయింది. దీనికి కనీసం 15 శాతం అదనపు సేల్స్ కలుపుకొని ఈసారి రూ. 53 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోతుందని అంచనా కట్టారు. ఆమేరకు మద్యం నిల్వలు సిద్ధం చేసి పెట్టారు. కానీ, ఎక్సైజ్ అధికారుల అంచనాలను తలకిందులు చేస్తూ రూ. 38.50 కోట్ల విలువైన మద్యమే అమ్ముడుపోయింది. ఈ లెక్కన గత విక్రయాలతో పోలిస్తే 15 శాతం మైనస్ విక్రయాలు జరిగినట్టు నిర్ధారించారు. సూర్యాపేట, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, తదితర జిల్లాల్లో సేల్స్ పూర్తిగా పడిపోయాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు తగ్గడం కూడా కారణమని ఓ అధికారి నమస్తే తెలంగాణకు తెలిపారు.

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి ఋణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/అప్లికేషన్ నం.	ఋణగ్రహీత పేరు	ఋణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	74545567	ఇంజేటి డానీ బాబు	19-09-23	116000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
2	73935707	మహ్మద్ అహ్మద్ ఉద్దీన్	16-01-23	84800	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
3	73591443	శ్రీనివాస్ డి	29-06-22	69971	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
4	74758109	రవి కుమార్ పి	14-12-23	58000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
5	73154826	నాగ దుర్గ కట్ట	30-07-21	320000	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
6	75305466	చిలుముల నవీన్	31-05-24	21400	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
7	74443424	చిల్వేరా శివరాజ్	09-08-23	35000	0317-జూబ్లీ హిల్స్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
8	75298775	ఎండి అహద్ అబ్దుల్లా	29-05-24	530600	0365-మెహదీపట్నం-హైదరాబాద్	22-10-2024 3.30 PM
9	74415962	సయ్యదా హజీబున్నీసా ఖాజీ	31-07-23	92600	0365-మెహదీపట్నం-హైదరాబాద్	22-10-2024 3.30 PM
10	74374418	బండి రఘు	17-07-23	34000	0375-హనంకొండ-వరంగల్	22-10-2024 3.30 PM
11	74664761	ఎన్ శరత్ కుమార్	07-11-23	231000	0472-RTC X రోడ్స్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
12	74827867	చావల రామ్ ప్రసాద్	10-01-24	90000	0521-బంజారా హిల్స్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
13	74559967	బడియాల చంటి	25-09-23	35000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	22-10-2024 3.30 PM
14	74676835	బడియాల చంటి	13-11-23	30700	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	22-10-2024 3.30 PM
15	74552242	లుక్కు బ్రహ్మం	21-09-23	20000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	22-10-2024 3.30 PM
16	74164372	బి రామకృష్ణ	03-05-23	516000	0642- SR నగర్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
17	74569854	శంకర్ రెడ్డి అడ్డుల	29-09-23	112000	0642- SR నగర్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
18	74609642	బ్యాగరి నర్సింహా	13-10-23	100100	0642- SR నగర్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
19	75351808	బ్యాగరి నర్సింహా	15-06-24	86000	0642- SR నగర్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
20	75257239	వంశీ భరత్ రంగినేని	20-05-24	780600	0696-పెట్‌బషీరాబాద్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
21	74569743	శివగురు మణికాసామి	29-09-23	780000	0696-పెట్‌బషీరాబాద్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
22	74179633	వరధరాజన్ శాంతికుమార్ స్నేహలత	09-05-23	547000	0700-బాలానగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
23	73698391	బద్దె నాగ వీరకుమార్	07-09-22	92000	0700-బాలానగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
24	73058670	కుర్రా శ్రీనివాసరావు	01-06-21	44000	0700-బాలానగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
25	73855768	మాచనూరు శ్రీనివాసులు	07-12-22	17400	0700-బాలానగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
26	74165789	సిహెచ్ సురేందర్ రెడ్డి	04-05-23	156800	0743-మంచిర్యాల	24-10-2024 3.30 PM
27	74232727	ఇస్లావత్ రాజు	29-05-23	145000	0743-మంచిర్యాల	24-10-2024 3.30 PM
28	74418103	సుద్దపెల్లి మొగిలి	01-08-23	81000	0743-మంచిర్యాల	24-10-2024 3.30 PM
29	75053781	పెద్ద గొల్ల రాజశేఖర్	29-02-24	41200	0811-రామచంద్రపురం-హైదరాబాద్	22-10-2024 3.30 PM
30	74784677	యార్వ పవన్‌కుమార్ రెడ్డి	26-12-23	25000	0811-రామచంద్రపురం-హైదరాబాద్	22-10-2024 3.30 PM
31	74337632	జొన్నాడ రాజు	04-07-23	47000	0813-సంగారెడ్డి	22-10-2024 3.30 PM
32	74385138	ధన్నారం రామకృష్ణ	21-07-23	32000	0813-సంగారెడ్డి	22-10-2024 3.30 PM
33	74739334	అలీమ్ జిన్ యాహ్యా	07-12-23	487000	0982-నిజామాబాద్	22-10-2024 3.30 PM
34	74352854	ఫాతిమా తహసీన్	10-07-23	201500	0982-నిజామాబాద్	22-10-2024 3.30 PM
35	75023394	వెండిపల్లి మణికుమార్	16-02-24	73000	0982-నిజామాబాద్	22-10-2024 3.30 PM
36	73349280	పద్మ శ్రీను	16-12-21	100100	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	22-10-2024 3.30 PM
37	75291307	మహ్మద్ అబ్దుల్ రెహమాన్	28-05-24	491500	1031-రాజేంద్రనగర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
38	74689122	జిబా ఫాతిమా	18-11-23	460000	1031-రాజేంద్రనగర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
39	74523516	జిబా ఫాతిమా	11-09-23	432000	1031-రాజేంద్రనగర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
40	75084055	పాతర్ల లక్ష్మీ పతి	13-03-24	264000	1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
41	75150844	రమణ రెడ్డి గడ్డం	12-04-24	299700	1042-ఉప్పల్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
42	75151119	రమణ రెడ్డి గడ్డం	12-04-24	214900	1042-ఉప్పల్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
43	74282806	మరాటి స్టీవెన్‌సన్ అమీత్‌కుమార్	13-06-23	31000	1293-ఈస్ట్ మారేడుపల్లి - హైదరాబాద్	23-10-2024 3.30 PM
44	75258614	తోటకనేరి శ్రీకాంత్	20-05-24	565000	1378-బోయినపల్లి-హైదరాబాద్	23-10-2024 3.30 PM
45	75167117	మహ్మద్ రఫీక్ బేగ్	18-04-24	233400	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-10-2024 3.30 PM
46	75014630	సయ్యద్ ఒమర్	14-02-24	149400	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-10-2024 3.30 PM
47	75027287	ఫర్హత్ సుల్తానా	17-02-24	107000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-10-2024 3.30 PM
48	74726141	మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్	04-12-23	700000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
49	73997372	మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్	15-02-23	660000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
50	73454493	అక్బర్ అలీ (నామినీ - షైనజ్ బేగం)	17-03-22	275000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
51	75271048	షేక్ సమియుల్లా	21-05-24	608400	1628-విద్యానగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
52	74415477	దుంబిగళ్ల శ్రీనివాసరావు	31-07-23	156000	1628-విద్యానగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
53	74187146	నాగార్జున కాళహస్తి	11-05-23	134300	1629-షేక్‌పేట్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
54	75340110	అచ్చమొల్ల విజయ్ కుమార్	12-06-24	64000	1629-షేక్‌పేట్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
55	74260728	జయవరపు నాగవెంకట శేఖర్	06-06-23	32500	1629-షేక్‌పేట్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
56	74391703	గండ్ర వంశీధర్	21-07-23	73000	1630-జగిత్యాల	22-10-2024 3.30 PM
57	74749191	గుండేటి చంద్ర శేఖర్	12-12-23	32000	1630-జగిత్యాల	22-10-2024 3.30 PM
58	74337083	రామరాజు భూమన	03-07-23	130000	1631-ఖమ్మం	22-10-2024 3.30 PM
59	74338013	శ్రీదేవి ఏపూరి	04-07-23	25000	1631-ఖమ్మం	22-10-2024 3.30 PM
60	74382786	బోయ మల్లేష్	19-07-23	62500	1633-గద్వాల్	22-10-2024 3.30 PM
61	75183252	భగవ్నగారి రమాకాంత్ రెడ్డి	23-04-24	948000	1640-మేడ్చల్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
62	75347512	పగడాల ఈశ్వర్ రెడ్డి	14-06-24	201400	1640-మేడ్చల్-హైదరాబాద్	24-10-2024 3.30 PM
63	75178109	ధర్మ రాజు తేజావత్	20-04-24	46900	1642-కోదాడ	22-10-2024 3.30 PM
64	73623375	రియాజ్ రఫీ షేక్	21-07-22	41000	1642-కోదాడ	22-10-2024 3.30 PM
65	75295564	భుక్య తిరుపతి	29-05-24	82500	1982-సిరిసిల్ల	23-10-2024 3.30 PM
66	74638340	గౌర్ల పద్మ	27-10-23	100200	1990-హయత్‌నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
67	74824344	కాకర్ల రవితేజ్	10-01-24	15500	1996-హైదర్‌గూడ-హైదరాబాద్	22-10-2024 3.30 PM
68	74284971	మహమ్మద్ ముజఫర్ అలీ	14-06-23	490000	1998-విజయ్ నగర్ కల్వల్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
69	74824413	మహమ్మద్ గజన్ఫర్ అలీ	09-01-24	423000	1998-విజయ్ నగర్ కల్వల్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
70	73177335	ఆనంద్ రావు మంచికంటి	12-08-21	495180	2019-కొండాపూర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
71	74565240	ఎరుమల్ల చంద్రం	27-09-23	158000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	22-10-2024 3.30 PM
72	75024723	నాద దివ్య రాణి	16-02-24	60700	2023-కుషాయిగూడ-హైదరాబాద్	22-10-2024 3.30 PM
73	73673613	మండ్ల బాలస్వామి	24-08-22	93500	2068-శంషాబాద్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
74	74213488	ట్యూనా స్టైన్	22-05-23	108000	2073-సెలిలింగంపల్లి-హైదరాబాద్	23-10-2024 3.30 PM
75	74154582	దేవినేని సరిత	29-04-23	1400000	2084-రామగుండం	24-10-2024 3.30 PM
76	74007261	సోమసాని సుధాకర్	20-02-23	140000	2237-జమ్మికుంట	23-10-2024 3.30 PM
77	74123837	సోమసాని సుధాకర్	17-04-23	57000	2237-జమ్మికుంట	23-10-2024 3.30 PM
78	74377189	కోడూరు రాంరెడ్డి	18-07-23	48000	2243-జహీరాబాద్	23-10-2024 3.30 PM
79	74373423	పెద్దోడ్డి అనిల్ కుమార్	17-07-23	30000	2243-జహీరాబాద్	23-10-2024 3.30 PM
80	74384733	జాదవ్ వివేక్ నాయక్	20-07-23	84000	2276-బైంసా	23-10-2024 3.30 PM
81	74351088	స్వభావిక గజర్ల	07-07-23	25000	2293-ఆర్మూర్	23-10-2024 3.30 PM
82	75378208	కొత్త మహేష్	26-06-24	2100000	2296-భద్రాచలం	23-10-2024 3.30 PM
83	75014074	లోకిరెడ్డి చెన్నా రెడ్డి	14-02-24	115698	2296-భద్రాచలం	23-10-2024 3.30 PM
84	74474464	కొత్త మహేష్	22-08-23	87500	2296-భద్రాచలం	23-10-2024 3.30 PM
85	74354381	దాసరి నరేంద్ర	10-07-23	39000	2323-మెట్‌పల్లి	23-10-2024 3.30 PM
86	74442614	సలాపు బంగారు నాయుడు	09-08-23	245000	2390-మదీనగూడ-హైదరాబాద్	23-10-2024 3.30 PM
87	74383721	పోరెడ్డి సంతోష్	19-07-23	105000	2390-మదీనగూడ-హైదరాబాద్	23-10-2024 3.30 PM
88	74824248	నిడుబ్రోలు లక్ష్మీమల్లికా గాయత్రి	09-01-24	215000	2398-సనత్ నగర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
89	74427413	లక్ష్మి నడిపెల్లి	03-08-23	788000	2423-పరకాల	23-10-2024 3.30 PM
90	74179830	తలకాయల్ జోసెఫ్ వినయ్‌కుమార్	09-05-23	30000	2479-పద్మారావు నగర్-హైదరాబాద్	22-10-2024 3.30 PM
91	73752015	బుడగం పవన్ కుమార్	12-10-22	31300	2641-పాల్వంచ	23-10-2024 3.30 PM
92	74364877	సాయిక్ దస్తగిర్	13-07-23	54700	2657-బోధన్	24-10-2024 3.30 PM
93	75159766	కునాల్ పంకజ్ బాగ్రీ	16-04-24	88500	3739-మాదాపూర్-హైదరాబాద్	23-10-2024 3.30 PM
94	74476963	మేడికొండ ల్యూక్	22-08-23	81500	3860-